క్లుప్తంగా

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ



తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలకు రూ.60వేల విలువగల కంప్యూటర్, ప్రొజెక్టర్ బహూకరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుగ్గిళ్ల నరేశ్ గౌడ్, అమర్ రావు, గుగ్గిళ్ల రమేశ్, బాలుసాని బాలకిషన్, భాస్కర్, సడిమెల వంశీ, సంచుల వినేశ్, కూనవేని పర్శ రాములు, గాదం సురేశ్, తోకల కరుణాకర్, హరీశ్, మహేశ్, చందు, హరికృష్ణ, కిరణ్, ప్రభాకర్, రమేశ్ లక్ష్మణ్, లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం సందర్శన

రుద్రంగి: మండలకేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే క్యాంపును సందర్శించి పలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

రుద్రంగి: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను సక్రమంగా చేయించాలని డీపీవో వీరబుచ్చయ్య అన్నారు. రుద్రంగి, మానాల, తండాల్లో శుక్రవారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామాల్లో అమలు చేస్తున్న డ్రైడే ఫ్రైడే పనులపై వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట పీడీవో నటరాజ్, ఎంపీవో సుధాకర్, కార్యదర్శులు ఉన్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి

బోయినపల్లి: ఆర్టీసీ బస్సుల్లో రద్దీ ఎక్కువ ఉన్నందున గ్రామీణ ప్రాంతాలకు పల్లె వెలుగు ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రద్దీ పెరగడంతో పురుషులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా చూడాలన్నారు. ఆయనవెంట రాజలింగం, అలువాల అంజయ్య, శంకరవ్వ, బొజ్జ రాజ నర్సు, నర్సవ్వ, మల్లయ్య, సంజీవ్ తదితరులున్నారు.

వర్మీ కంపోస్టు వినియోగంపై అవగాహన



రైతులకు వర్మీ కంపోస్టు బ్యాగులు అందిస్తున్న కార్యదర్శి మల్లేశం

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వర్మీ కంపోస్ట్ ఎరువు వినియోగంపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కంపోస్ట్ షెడ్ వద్ద తయారు చేసిన వర్మీ కంపోస్టు ఎరువులను రైతులకు అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మల్లేశం మట్లాడుతూ రైతులు సహజ ఎరువులు వినియోగించాలని కోరారు. రైతులు శ్రీనివాసరెడ్డి, లచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చెంద్రారెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహాన్ని ప్రతిష్ఠించిన గ్రామస్తులు

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్‌లో శుక్రవారం శ్రీ కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య) విగ్రహ ప్రతిష్ఠను వేద పండితుల మధ్య నిర్వహించారు. గౌడ కులస్తులు, పొత్తూరు, వంతడుపుల, తదితర గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం రుద్రహోమం, కుంబాభిషేకం, పూర్ణాహుతి, కార్యక్రమాలు నిర్వహించారు. కందికట్కూర్‌లోని గౌడ కులస్తులు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అన్నదానం చేశారు. పండితులు వెంకటేశం శాస్త్రి, సంతోష్ శాస్త్రి, విద్యాసాగర్, గిరిజా శంకర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



పర్వతాలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన గుంటి పర్వతాలు గురువారం అదృశ్యమైనట్లు పోలీసులకు అతని భార్య లక్ష్మి ఫిర్యాదు చేసింది. తన భర్త పర్వతాలు గురువారం బయటకు వెళ్లి తిరిగిరాలేదని తెలిపింది. లక్ష్మి ఫిర్యాదుతో ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ముస్తాబాద్: వేణుగోపాలస్వామి ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



ఎల్లారెడ్డిపేటలో వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

చందుర్తి/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/వీర్నపల్లి/ ఇల్లంతకుంట: శ్రావణ శుక్రవారం సందర్భంగా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమ పూజలు నిర్వహించి ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఇళ్లలో వరలక్ష్మి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.



చందుర్తి: మల్యాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమపూజల్లో పాల్గొన్న మహిళలు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ: అభివృద్ధిధ్ది, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 14,19వ వార్డు పలు కులసంఘం భవనాల నిర్మాణాలకు శుక్రవారం ఆయన మున్సిపల్ వైస్‌చైర్మన్ బింగి మహేశ్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేములవాడ పరిధిలో 34 సంఘాల భవన నిర్మాణాలకు ఎస్డీఎఫ్ నిధులనుంచి నిధులు మంజూరుచేశామన్నారు. కొన్ని కులసంఘాల భవనాలకు టెండర్ పూర్తయి నిర్మాణాలు పనులు ప్రారంభమయ్యాయన్నారు. కుల సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆరు గ్యారంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేస్తున్నామన్నారు. నూతన పెన్షన్‌లు మంజూరు, రేషన్‌కార్డు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించారని, త్వరలోనే పనులు ప్రారంభంకానున్నాయన్నారు. అసంపూర్తిగా ఉన్న షాదీఖాన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. మైనార్టీశాఖ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పట్టణంలో రోడ్డు విస్తరణతో పాటు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. అనంతరం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, ఇతర అధికారులు, కౌన్సిలర్లు, కాలనీవాసులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, నాయకులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

తంగళ్లపల్లి: మండలంలోని ఓబులాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, రైతులు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీమేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నాయకులు పొన్నాల పరుశరాములు, అల్వాల లక్ష్మణ్, కొత్త రవి, వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం రూ.2 లక్షలు రుణమాఫీ చేయడంపై కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. దుమాలలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడారు. మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గౌస్, నాయకులు రాంరెడ్డి, పందిర్ల సుధాకర్‌గౌడ్, రాజేందర్, బాబు, బాలకిషన్, శ్రీనివాస్‌గౌడ్, మధు, అంజయ్య, అంజిరెడ్డి, బండారి బాల్‌రెడ్డి, రవి, సాహెబ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



తంగళ్లపల్లి: ఓబులాపూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బకాయిల చెల్లింపుపై కళా ప్రదర్శన

వేములవాడఅర్బన్: పట్టణంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళాబృందం ఆధ్వర్యంలో జిల్లా రవాణాశాఖకు పన్నుల రూపంలో చెల్లించే బకాయిలపై శుక్రవారం కళా ప్రదర్శన చేశారు. పెండింగ్‌లో ఉన్న వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలని కళాప్రదర్శన ద్వారా అవగహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు దేవయ్య, సంజీవ్, ఝాన్సీ, లావణ్య, శ్రీలత, తదితరులు ఉన్నారు.

బోయినపల్లి: వాహనాల త్రైమాసిక ఫీజులు, టాక్స్ బకాయిల చెల్లింపులపై తెలంగాణ సాంస్కృతిక కళాబృందం జిల్లా రవాణశాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో కళాప్రదర్శన నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న చలాన్లు, తదితర బకాయిలను 50 శాతం జరిమానాలతో స్వచ్ఛందంగా చెల్లించాలని అవగాహన కల్పించారు. టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, తదితరులున్నారు.

రైతుల దృష్టి మళ్లించేందుకే కేటీఆర్‌పై విమర్శలు

ఎల్లారెడ్డిపేట: రుణమాఫీ విషయంలో రైతుల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కేటీఆర్‌పై విమర్శలు చేస్తున్నారని, కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, జిల్లా ఉపాధ్యక్షుడు అందే సుభాశ్, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడు తూ కేటీఆర్ వ్యాఖ్యలను రాజకీయం చేస్తున్నారన్నారు. నమిలికొండ శ్రీనివాస్, ఎలగందుల నర్సింలు, ఎడ్ల సందీప్, పర్శరాములుగౌడ్, తిరుపతి నాయక్, సీత్యానాయక్, ప్రభునాయక్, నాగరాజు, సుధాకర్ రావు, బంటి, తదితరులు పాల్గొన్నారు.



అదృశ్యమై.. కాలువలో కట్టేసిన స్థితిలో

- ఆశిరెడ్డిపల్లె యువకుడి గుర్తింపు

చందుర్తి: అదృశ్యమైన ఓ యువకుడు కాలువలో తాళ్లతో కట్టేసిన స్థితిలో కనిపించాడు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళ్తే.. చందుర్తి మండలంలోని ఆశిరెడ్డిపల్లెకు చెందిన ఎక్కలదేవి గంగరాజు గురువారం ఉదయం బైక్‌పై తన పొలం వద్దకు వెళ్లాడు. తర్వాత కనిపించలేదు. కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికి, పోలీసులను ఆశ్రయించారు. అయితే, శుక్రవారం ఉదయం అతను క్షేమంగా ఉన్నాడని తెలియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గ్రామ శివారులోని పోతలింగం లొద్ది ప్రాంతంలో తాళ్లతో కట్టేసి, కాల్వలో పడి ఉన్న గంగరాజును రైతులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకొని, అతన్ని అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సంఘటనపై అనుమానాలు..

ముగ్గురు వ్యక్తులు తనకు మత్తు మందు ఇచ్చి, కిడ్నాప్ చేశారని, తెల్లవారుజామున స్పృహ వచ్చిందని నాగరాజు చెప్పడం నమ్మశక్యంగా లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. దాడి జరిగిందన్న ప్రాంతంలో రక్తపు మరకలు ఉన్న దుస్తులు లభించడం, అతని ఒంటిపై గాయాలు లేకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది. ఇది కిడ్నాప్ డ్రామా అని, దీనికి వారం క్రితమే స్కెచ్ వేసినట్లు గ్రామంలో జోరుగా చర్చ జరుగుతోంది. ఏదేమైనా అన్ని విషయాలు పోలీసుల విచారణలో తేలనున్నాయి.



తాళ్లతో కట్టేసి ఉన్న గంగరాజు

నూతన కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గం

సిరిసిల్లటౌన్: జిల్లా క్లాత్ బ్యానర్స్ ప్రింటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ద్యావనపల్లి పండరినాథ్, ఉపాధ్యక్షుడిగా కుసు కృష్ణ, ప్రధాన కార్యదర్శి కుందన విష్ణు, కోశాధికారి కుసుమ కమలాకర్, కార్యదర్శి బూర నరేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వెల్ది చక్రపాణి, గుండేటి రాజేశం, యెక్కల్‌దేవి శ్రీనివాస్, కోడం వెంకటేశం, గుండేటి వేణు, ఎక్కల్‌దేవి లక్ష్మీనర్సు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడ: వేములవాడ రూరల్ మండలం వట్టెంల సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, ఏఈ రాకేశ్‌రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వట్టెంల సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సెస్ వినియోగదారులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

సెస్ అధికారుల పరిశీలన

వీర్నపల్లి: మండలంలోని జవహర్‌నాయక్ తండా గ్రామంలో అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం సెస్ అధికారులు ఏడీఈ మహేందర్ గ్రామానికి వెళ్లి పరిశీలించగా 40 గృహాలతో పాటు 11 బోరు బావులు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నారని తెలిపారు. అనుమతి తీసుకొని విద్యుత్‌శాఖకు సహకరించాలన్నారు.

డీజే సౌండ్ సిస్టం అందజేత



వేములవాడరూరల్: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002 బ్యాచ్ విద్యార్థులు అదే పాఠశాలకు దాదాపు రూ. 25వేల విలువగల డీజే సౌండ్ బాక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొడ్డు ప్రశాంత్, బైరి నారాయణ, గసికంటి తిరుపతి, లింగంపల్లి మోహన్, పొత్తూరి మల్లేశ్, నగేశ్, రాజు, సాగర్, శ్రీనివాస్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

రూ. 20వేలతో కల్వర్టు నిర్మాణం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని గిద్ద చెరువుతో పాటు పార్కుకు వెళ్లే మార్గంలో కల్వర్టు కూలిపోవడంతో రైతులు, గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి స్వచ్ఛందంగా రూ.20 వేలు సొంత నిధులతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేయించారు. రైతులు, ఎంపీడీవో సత్తయ్య వినతిమేరకు కల్వర్టు నిర్మాణం చేయడంతో రైతులు, ప్రజల కష్టాలు తీరాయి. ఈ సందర్భంగా కృష్ణారెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

తంగళ్లపల్లి: మండలంలోని రామన్నపల్లె గ్రామానికి చెందిన గాధం లింగవ్వకు రూ.60 వేలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు మందాటి తిరుపతి, ఆత్మకూరు నాగరాజు, రమేశ్, మహేశ్, నక్క అనిల్, నాగండ్ల స్వామి, దేవయ్య, బాపురెడ్డి, నర్సయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.



రామన్నపల్లెలో చెక్కు అందిస్తున్న నాయకులు

రుద్రంగి: మండలంలోని మానాలలో 11 మందికి సీఎం సహాయనిధి చెక్కులను మండల అధ్యక్షుడు తిరుపతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ పీసరి భూమయ్య, ఏఎంసీ డైరెక్టర్ శ్యామ్‌సుందర్, నాయకులు నాయిని రాజేశం, భుక్యాచందర్, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



కోనరావుపేట: మండలంలోని కొలనూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు శిథిలమవుతున్నాయి. దీంతో విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పాఠశాలకు గదులు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలి.

– వీరవేని తిరుపతి యాదవ్, కొలనూర్

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
దూస రఘుపతి, ఎంఈవో కోనరావుపేట, సెల్‌నెం. 94404 40812

వాట్సప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.
మా ఫోన్ నంబర్: 9705346626

నేడు భూమిపూజ

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని వట్టెంల గ్రామంలో శనివారం నూతన గోదాం నిర్మాణం కోసం భూమిపూజ చేస్తున్నట్లు వేములవాడ పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో పాటు రైతులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండేలా ఈ గోదాంను నిర్మించనున్నట్లు తెలిపారు.

మైక్‌సెట్ వితరణ



బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి హైస్కూల్‌కు చంద్ర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ చెన్నమాధవుని రామరాజు శుక్రవారం మైక్‌సెట్ వితరణగా అందించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ బీ.తిరుపతి, మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్య, కార్యదర్శి ఐలయ్య, ఉపాధ్యాయులు అన్నాడి ప్రతాప్‌రెడ్డి, తారక, అరుణశ్రీ, నర్సయ్య, పద్మ, శైలజ, వనజ తదితరులున్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	10	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	04	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	07	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	02	448
పార్వతీపురం స్పెషల్	03	672
పార్వతీపురం సాధారణ	05	336

– వేములవాడ

ఓటుహక్కును వినియోగించుకోవాలి

సిరిసిల్ల అర్బన్: పద్మశాలీలు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గాజుల బాలయ్య అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 18న తెలంగాణ పద్మశాలీ సంఘం అధ్యక్ష ఎన్నికలు సిరిసిల్ల పట్టణంలోని వస్త్ర వ్యాపార సంఘం, వేములవాడలోని పద్మశాలీ సంఘంలో జరుగుతాయన్నారు. సభ్యత్వం ఉన్నవారు ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. పద్మశాలీ నాయకులు గోనె ఎల్లప్ప, కొండ ప్రతాప్, నాగుల విష్ణు పసాద్, గడ్డం విఠల్, గాజుల హరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పద్మశాలీ సంఘం నాయకులు

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

గంభీరావుపేట: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ విషయంలో మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ మండల నాయకులు శుక్రవారం దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మండలశాఖ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, జిల్లా నాయకులు వెంకటి, నాయకులు తాజోద్దీన్, గంగిస్వామి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు సుడిది రాజేందర్, దండు శ్రీనివాస్, చెన్నిబాబు, సత్యనారాయణ, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రపు రాములు తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. సీనియర్ నాయకులు కాంతయ్య, దేశరాజు కుమార్, మహిళ అధ్యక్షురాలు మంజుల, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుడుము రవీందర్,రాములు నాయక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండల కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు, నాయకులు, ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సత్యరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుజాత, మాజీ ఎంపీటీసీ తీగల పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. డీసీసీ కార్యదర్శి చేపూరి గంగాధర్, నాయకులు వెంగళ వెంకన్న, పెంతల శ్రీనివాస్, పల్లె రవీందర్‌రెడ్డి, ప్రభాకర్, ముదాం సత్యం, ఖరీం, లింబయ్య, శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ కరెడ్ల రమేశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చారి తదితరులున్నారు.



గంభీరావుపేట: ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వీర్నపల్లి మండలకేంద్రంలో..